జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
మహబూబ్‌నగర్
నాగర్ కర్నూల్, వనపర్తి
జోగులాంబ గద్వాల
నారాయణపేట
శనివారం, మార్చి 21, 2026 పేజీలు: 7







# కనిపించిన నెలవంక !

## -నేడే ఈద్-ఉల్-ఫితర్
## -ముస్తాబైన ఈద్గాలు-మస్జీద్‌లు






**నాగర్ కర్నూల్ :20 మార్చి ప్రజా జ్యోతి**
నెలవంక దర్శనంతో ఫిబ్రవరి 19న,ప్రారంభమైన రంజాన్ ఉపవాస దీక్షలు నేటితో ముగియడంతోముస్లింలు ఈద్-ఉల్-ఫితర్ జరుపుకోనున్నారు. ఈద్-ఉల్-ఫితర్ ప్రత్యేక ప్రార్థనల కొరకు ఈద్గాలు,మసీదుల వద్ద ప్రత్యేక ఏర్పాట్లను చేసుకున్నారు.ప్రపంచ వ్యాప్తంగా ముస్లింలు పవిత్ర రంజాన్ పర్వదినాన్ని జరుపుకోనున్నారు. రంజాన్ నెలంతాకఠినమైన ఉపవాసాలతో కొనసాగిన రంజాన్ ఉపవాస దీక్షలు వీటికి ముగింపు పలికే పండుగ ఈద్-ఉల్-ఫితర్.నెల షవ్వాల్ మొదటి -మిగతా 2లో..

# కుల సమీకరణాల కంటే సమన్యాయం ముఖ్యం

- ఫ్లోర్ లీడర్‌గా బీసీ అయితే బీజేపీకి బలమా..?"
- బిజెపి లో సమన్యాయానికి పెద్ద పీట పడేనా..!?.
- డికె అరుణ నిర్ణయమేమిటి..?

2 లో




## ఎస్ఎస్‌సి పరీక్షల్లో కట్టుదిట్టమైన
# నిబంధనలు

- మొబైల్‌లకు నో ఎంట్రీ
- జీరో జోన్‌గా పరీక్షా కేంద్రాలు
- అప్రమత్తంగా ఉండాలని అధికారులకు కలెక్టర్ ఆదేశం



**మహబూబ్‌నగర్, మార్చి 20 ( ప్రజా జ్యోతి బ్యూరో )** జిల్లాలో జరుగుతున్న ఎస్ఎస్‌సి పబ్లిక్ పరీక్షలను ఎటువంటి అంతరాయాలు లేకుండా సజావుగా నిర్వహించేందుకు అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా అధికారులను ఆదేశించారు. పరీక్షా కేంద్రాల్లోకి మొబైల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ గ్యాడ్జెట్లు అనుమతించరాదని స్పష్టం చేస్తూ, కేంద్రాలను పూర్తిగా "మొబైల్ జీరో జోన్"గా -మిగతా 2లో..

# నిబద్ధతతో బాధ్యతలు నిర్వర్తిస్తా

- యెన్నం శ్రీనివాస్ రెడ్డి
- ప్రభుత్వ విప్‌గా సమన్వయంతో పనిచేస్తానని స్పష్టం

2 లో



# కనిపించిన నెలవంక !

రోజునఈ పండుగను ప్రపంచవ్యాప్తంగా ముస్లింలు ఆచరిస్తారు.రంజాన్ మాసం ఆధ్యాత్మిక సామాజిక లాభాలను చేకూరుస్తూ పాపాల నుంచి రక్షణకవచంలా పనిచేస్తుంది.ఇంద్రయనిగ్రహం,సామాజిక బంధాలు బలపేతమై,క్రమశిక్షణ,
కృతజ్ఞత,దైవస్పృహ పెంపొందుతాయి.ఆకలిని అనుభవించడం వల్ల పేదల పట్ల సానుభూతి,
ఆశిర్వాదాలపట్ల కృతజ్ఞత పెరుగుతుంది.సుదీర్ఘ ఉపవాసాలు పూర్తిచేసే అవకాశం,శక్తిని ఇచ్చిన అల్లాహ్ కు కృతజ్ఞతలు తెలుపుతూ రంజాన్ పండుగను చేసుకుని మరుసటి రోజు నుండి
తిరిగి సాధారణ జీవితాన్ని ప్రారంభిస్తారు.ఇస్లాం సమాజ స్థాపనలో కీలకమైన చారిత్రిక భదర్
యుద్ధం తర్వాత ప్రవక్త (స) ఈ పండుగను ప్రారంభించారు.మదీనాకు వచ్చిన తర్వాత అక్కడి ప్రజలు రెండు రోజులు ఆటపాటలతో వేడుకలను చేసుకోవడం చూసి"అల్లాహ్"మీద
ఈ రెండింటి కంటే మెరుగైన వాటిని ఇచ్చాడు!అవే ఈదుల్ అధా,ఈదుల్ ఫితర్.ఈదుల్ ఫితర్
సందర్భంగా పాటించే వివిధ సంప్రదాయాల
గురించి హదీసులు ఇలా వివరిస్తున్నాయి.అబూ
సఈద్ అల్ ఖుద్రి దైవ ప్రవక్త (స) ఈదుల్ అధా,
ఈదుల్-ఫితర్ రోజుల్లో ఉపవాసం నిషేధించారు.
సహిహ్ అల్ బుఖారి ప్రకారం అనస్ బిన్ మాలిక్ (ర)దైవప్రవక్త (స)కొన్ని ఖర్జూరాలను బేసిసంఖ్య
లో తిన్న తరువాతనె ఈదుల్ ఫితర్ ప్రార్థనకు వెళ్లేవారు.ఉపవాసం విరమించే రోజు ఈదుల్
ఫితర్ కాగా త్యాగాలు చేసే రోజు ఈదుల్ అదా
అని జామీ అత్ తిర్మజీ వివరిస్తుంది.ఈ రెండు పండుగలలో ఉన్నంతలో ఉత్తమ దుస్తులను ధరిస్తానని అబ్దుల్లా ఇబ్నె ఉమర్(ర)నివేదించారు.
ఈద్ నమాజ్ కు వెళ్లే ముందు విధిగా స్నానం (గుసుల్) చేయాలి.ఈద్ రోజున దైవ ప్రవక్త (స)ప్రార్థన స్థలానికి వెళ్ళటానికి ఉపయోగించిన మార్గం కాకుండా తిరిగి రావడానికి వేరొక మార్గాన్ని ఎంచుకునేవారు.ఈద్ రోజున ఇద్దరు బాలికలు పాటలు పాడుతుండడం చూసిన అబూబకర్(ర) వారిని వారించబోతే దైవ ప్రవక్త (స)ఓ అబూబకర్ ప్రతిజాతికి ఒక ఇద్ ఉంది ఇది



మన ఈద్ అన్నారు.ఈ వృత్తాంతాన్ని సహిహ్ అల్ బుఖారిలో పొందుపరిచడంతో విశ్వాసులు
ఈ పండుగను ఆట పాటలతో సంతోషంగా చేసుకోవాలనె ఆంక్షలు వ్యక్తం చేశారు.

-జకాత్ :--

ఆదాయ స్థాయితో నిమిత్తం లేకుండా ఈద్ నమాజుకు ముందే విధిగా (జకాత్) దానం చేయాలని దైవప్రవక్త (స)నిర్దేశించారు.పిల్లలు,
సేవకులతో సహా ఇంట్లో ప్రతి ఒక్కరి పేరిట జకాత్ ఇవ్వడం కుటుంబ యజమానికి విధి.ఇది పేదలు కూడా పండుగ ఆనందంలో భాగస్వాములు అవటానికి దోహదం చేస్తుంది.తొలి రోజుల్లో
బియ్యం,గోధుమలు,బార్లీ ఖర్జూరం,ఎండు ద్రాక్ష వంటి వాటిని నిర్నీత మొత్తంలో దానమిచ్చేవారు.
కాలక్రమేణా వాటి విలువకు సరిపోవు మొత్తాన్ని నగదు రూపంలో అందజేయటం ఆనవాయితీగా మారింది.జకాత్ చెల్లించన వారు ఈ నమాజ్ కు అల్హులు కారని చెప్పడం ద్వారా దీనికి ఎంతటి ప్రధాన్యం ఉందో దైవ ప్రవక్త వివరించారు.పండుగ రోజున సూర్యోదయం తర్వాత మధ్యాహ్నంలోపు పురుషులు ఈద్గా లేదా సమీపంలోని మసీదులో సామూహికంగా నమాజ్(సలాత్)లో పాల్గొంటారు. నమాజు చేయడానికి వెళ్లే దారి పొడువు తక్బీర్లను
బిగ్గరగా పఠించడం సాంప్రదాయం.ఇక మహిళలు
ఇండ్లలోనే ఈ నమాజు ఆచరిస్తారు.ఈద్ నమాజ్ రెండు రకాత్లను కలిగి ఉంటుంది.దీనికి ఎటువంటి అఖామత్ (నమాజ్ పిలుపు) ఇఖామత్ రెండో పిలుపు ఉండవు.

# ఎస్ఎస్‌సి పరీక్షల్లో కట్టుదిట్టమైన నిబంధనలు

మార్చాలని సూచించారు.శుక్రవారం డిపార్ట్మెంటల్ అధికారులు, పరీక్షా కేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్లతో వెబెక్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించిన కలెక్టర్, ఇప్పటికే నిర్వహించిన తెలుగు, హిందీ భాషా పరీక్షలు ఎటువంటి సమస్యలు లేకుండా విజయవంతంగా జరిగినట్లు తెలిపారు. మిగిలిన పరీక్షలను కూడా అదే విధంగా కట్టుదిట్టమైన పర్యవేక్షణతో నిర్వహించాలని సూచించారు. పరీక్షల సమయంలో ఎటువంటి లోపాలు, గందరగోళం చోటుచేసుకోకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. పరీక్షా కేంద్రాల్లోకి విద్యార్థులను అనుమతించే ముందు ఖచ్చితంగా తనిఖీలు నిర్వహించాలని, బాలికలను మహిళా సిబ్బంది ద్వారానే తనిఖీ చేయాలని స్పష్టం చేశారు. కాపీయింగ్, అవకతవకలు జరుగకుండా కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు.
ప్రతి పరీక్షా కేంద్రంలో ఫ్లయింగ్ స్క్వాడ్లు నిరంతరం పర్యవేక్షణ చేపడుతున్నాయని తెలిపారు. కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉందని, ప్రజలు గుంపులుగా చేరడాన్ని అనుమతించరాదని పేర్కొన్నారు. అదేవిధంగా ప్రతి కేంద్రంలో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు.పరీక్షలు ప్రారంభం నుంచి ముగింపు వరకు చీఫ్ సూపరింటెండెంట్లు అప్రమత్తంగా ఉండాలని, ఏవైనా సమస్యలు తలెత్తితే వెంటనే ఉన్నతాధికారులను సంప్రదించాలని సూచించారు. ప్రశ్నాపత్రాల పంపిణీకి ముందు సరిగా పరిశీలించాలని, ఎటువంటి పొరపాట్లు లేకుండా పరీక్షలు నిర్వహించాలని ఆదేశించారు. పరీక్షా కేంద్రాల్లో త్రాగునీరు, విద్యుత్ సరఫరా నిరంతరంగా ఉండేలా చూడాలని కూడా కలెక్టర్ సూచించారు.ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, జడ్పి సిఈఓ ఇన్‌చార్జ్ డీపీఓ వెంకట్ రెడ్డి, ఏఎంఓ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# నిబద్ధతతో బాధ్యతలు నిర్వర్తిస్తా

మహబూబ్‌నగర్, మార్చి 20 ( ప్రజా జ్యోతి బ్యూరో ) మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి తెలంగాణ శాసనసభలో ప్రభుత్వ విప్‌గా ఎన్నికైన సందర్భంగా పార్టీ నాయకత్వాన్ని కలసి కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణ వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్‌ను ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్‌ను గాంధీ భవన్‌లో కలిసి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా పార్టీ బలోపేతం, శాసనసభలో వ్యవహారాల సమన్వయం, సభ్యుల మధ్య క్రమశిక్షణ పరిరక్షణ వంటి అంశాలపై చర్చించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వ విప్‌గా తనకు వచ్చిన బాధ్యతను పదవిగా మాత్రమే కాకుండా ప్రజల పట్ల, పార్టీ పట్ల ఉన్న నిబద్ధతను మరింతగా పెంచే అవకాశంగా భావిస్తున్నట్లు తెలిపారు. శాసనసభలో పార్టీ విధానాల అమలు, ప్రభుత్వ నిర్ణయాలపై సభ్యులకు అవగాహన కల్పించడం, ప్రజా సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడంలో తాను కీలక పాత్ర పోషిస్తానని పేర్కొన్నారు.
మహబూబ్‌నగర్ నియోజకవర్గ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారిస్తూ మౌలిక వసతుల అభివృద్ధి, పేదల సంక్షేమం, రైతుల సమస్యల పరిష్కారం, యువతకు ఉపాధి అవకాశాల కల్పనలో వేగంగా పనిచేస్తానని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేసి ప్రజలకు చేరువగా ఉండే పాలన అందించడమే తన లక్ష్యమని స్పష్టం చేశారు.
పార్టీ నాయకత్వం తనపై ఉంచిన విశ్వాసాన్ని నిలబెట్టుకుంటానని, శాసనసభలో పార్టీ తరఫున సమర్థవంతంగా వ్యవహరిస్తూ సభ్యుల మధ్య సమన్వయాన్ని బలోపేతం చేస్తానని తెలిపారు. ప్రభుత్వం తీసుకునే ప్రతి నిర్ణయం ప్రజలకు ఉపయోగపడేలా తన వంతు కృషి చేస్తానని అన్నారు.
ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎంపీ మధు యాష్కీ గౌడ్, మండలిలో ప్రభుత్వ విప్ బల్మూరి వెంకట్, అద్దంకి దయాకర్, శాసనసభ ప్రభుత్వ విప్‌లు వేముల వీరేశం, విజయ రామణారావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల ఆశల బడ్జెట్ : సంజీవ్ ముదిరాజ్



మహబూబ్‌నగర్, మార్చి 20 ( ప్రజా జ్యోతి బ్యూరో )
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో డిప్యూటీ సీఎం, ఆర్థిక మంత్రి మల్లు భట్టి విక్రమార్క ప్రవేశపెట్టిన ?3.24 లక్షల కోట్ల రాష్ట్ర బడ్జెట్ ప్రజల ఆశలను ప్రతిబింబించే "ప్రజా బడ్జెట్" అని డీసీసీ అధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్ పేర్కొన్నారు.
ఈ బడ్జెట్ ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని రైతులు, పేదలు, ఉద్యోగులకు పెద్ద ఊరటనిస్తుందని ఆయన అన్నారు. ఇది ఇందిరమ్మ రాజ్యానికి పునాది వేస్తుందని, కేవలం అంకెల సమాహారం కాకుండా సామాన్యుల అవసరాలను దృష్టిలో పెట్టుకుని రూపొందించబడిందని అభిప్రాయపడ్డారు. జూన్ 2 నుంచి అమలు కానున్న ?5 లక్షల ఇందిరమ్మ కుటుంబ బీమా పథకం జిల్లాలోని లక్షలాది నిరుపేద కుటుంబాలకు భరోసానిస్తుందని తెలిపారు. పాలమూరు--రంగారెడ్డి ఎత్తిపోతల పథకం సహా పెండింగ్ ప్రాజెక్టులకు ప్రాధాన్యం ఇవ్వడాన్ని స్వాగతించారు. జిల్లాలోని ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయుల కోసం నగదు రహిత వైద్యం తో పాటు ?1.20 కోట్ల ప్రమాద బీమా కల్పించడం చారిత్రాత్మక నిర్ణయమని కొనియాడారు. విద్యారంగంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు ద్వారా పేద విద్యార్థులకు ప్రపంచ స్థాయి విద్య అందుబాటులోకి రానుందని తెలిపారు. రైతు భరోసా కింద రుణమాఫీతో పాటు సాగునీటి రంగం, విద్యుత్ సబ్సిడీలకు భారీ కేటాయింపులు చేయడం రైతుల పట్ల ప్రభుత్వ నిబద్ధతను చాటుతోందన్నారు. గత ప్రభుత్వం అప్పుల భారంతో తెలంగాణను దెబ్బతీయగా, ప్రస్తుత ప్రభుత్వం క్రమశిక్షణతో కూడిన ఆర్థిక విధానాలతో రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా నడిపిస్తోందని పేర్కొన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా అభివృద్ధికి ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యతను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.

# కుల సమీకరణాల కంటే సమన్యాయం ముఖ్యం

మహబూబ్‌నగర్, మార్చి 19 ( ప్రజా జ్యోతి బ్యూరో ) మహబూబ్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్‌లో బీజేపీ ఫ్లోర్ లీడర్ ఎవరు అనే ప్రశ్న ప్రస్తుతం జిల్లా రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారింది. ఇటీవల కొత్తగా కొలువుదీరిన కార్పొరేషన్‌లో ఈ పదవి నియామకంపై పార్టీ అంతర్గతంగా మల్లగుల్లాలు కొనసాగుతున్నాయి.
ప్రస్తుతం పార్టీ లోపల వినిపిస్తున్న ప్రధాన అభ్యర్థుల పేర్లలో సీనియర్ నాయకుడు పాండురంగ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కొత్తకోట కిరణ్ కుమార్ రెడ్డితో పాటు బీసీ సామాజిక వర్గానికి చెందిన 21వ డివిజన్ కార్పొరేటర్ గుండ సంతోష్ పేరు కూడా బలంగా వినిపిస్తోంది.
ఇప్పటికే జిల్లాలో బీజేపీ నాయకత్వంపై 'క్రియాశీల పదవుల్లో' "ఒకే సామాజిక వర్గానికి ప్రాధాన్యం" ఇస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఎంపీ డీకే అరుణ రెడ్డి సామాజిక వర్గానికి చెందినవారే కావడంతో కీలక పదవులు అదే వర్గానికి కట్టబెట్టారనే అపవాదు పార్టీపై ముద్ర వేసింది. ఈ నేపథ్యంలో ఫ్లోర్ లీడర్ ఎంపిక పార్టీకి కేవలం పదవి నియామకం కాకుండా, ఒక రాజకీయ సందేశంగా మారింది.

ఇలాంటి పరిస్థితుల్లో గుండ సంతోష్ పేరును ముందుకు తెచ్చే వర్గం బలపడుతోంది. గత 20 సంవత్సరాలుగా పార్టీ మారకుండా బీజేపీలోనే కొనసాగుతూ, కష్టకాలంలో కూడా పార్టీ కార్యకలాపాలను ముందుకు నడిపించిన నాయకుడిగా ఆయనకు ప్రత్యేక గుర్తింపు ఉంది. ముఖ్యంగా బీఆర్ఎస్ పాలనలో సవాళ్లను ఎదుర్కొంటూ, పార్టీకి స్థానిక స్థాయిలో బలమైన వాణిగా నిలిచిన అనుభవం ఆయనకు ప్లస్ పాయింట్‌గా మారింది.

రాజకీయ విశ్లేషకుల అభిప్రాయం ప్రకారం, గుండ సంతోష్‌ను ఫ్లోర్ లీడర్‌గా ఎంపిక చేస్తే రెండు ప్రయోజనాలు సాధ్యమవుతాయి. ఒకవైపు బీసీ వర్గాలకు ప్రాధాన్యం ఇచ్చినట్లవుతుండగా, మరోవైపు "సామాజిక న్యాయం" పాటిస్తున్నామనే బలమైన సంకేతం ప్రజల్లోకి వెళ్తుంది. దీంతో ప్రతిపక్షాలు కుల ఆధారిత విమర్శలు చేయడానికి అవకాశాలు తగ్గుతాయని భావిస్తున్నారు.ఇక పార్టీ భవిష్యత్తు దృష్ట్యా కూడా ఈ నిర్ణయం కీలకంగా మారే అవకాశం ఉంది. కార్పొరేషన్ సమావేశాల్లో ప్రజల సమస్యలను బలంగా వినిపించే నాయకత్వం అవసరం ఉన్న నేపథ్యంలో, ఫీల్డ్ లెవల్‌లో పని చేసిన అనుభవం ఉన్న నాయకుడిని ఎంపిక చేయాలనే డిమాండ్ కూడా పార్టీ శ్రేణుల నుంచి వినిపిస్తోంది.అయితే సీనియారిటీ, అనుభవం అనే అంశాలను ముందుకు తెచ్చే వర్గం కూడా పార్టీ లోపల బలంగా ఉండటం గమనార్హం. ఈ నేపథ్యంలో బీజేపీ అధినాయకత్వం ఎలాంటి సమీకరణాలు చూసి నిర్ణయం తీసుకుంటుందన్నది ఆసక్తికరంగా మారింది.మొత్తం మీద చూస్తే, మహబూబ్‌నగర్ కార్పొరేషన్‌లో ఫ్లోర్ లీడర్ ఎంపిక కేవలం ఒక పదవి కేటాయింపుగా కాకుండా, పార్టీ భవిష్యత్తు దిశను నిర్ణయించే రాజకీయ నిర్ణయంగా మారింది. సమన్యాయం, సామాజిక సమతుల్యత, పార్టీ కేడర్ విశ్వాసం - ఇతర అన్ని అంశాలను కలిపి చూస్తే గుండ సంతోష్ ఎంపిక పార్టీకి దీర్ఘకాలంలో లాభం చేకూర్చే అవకాశాలు ఉన్నాయని రాజకీయ వర్గాల్లో ఒక చర్చ నడుస్తోంది.

# ముస్లింల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

- ప్రజా భవన్ లో ముస్లిం మహిళలకు రంజాన్ తోఫా అందజేత
- జిల్లా గ్రంథాలయ చైర్మన్ రాజేందర్

**నాగర్ కర్నూల్ మార్చ్ 20 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)**



తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ముస్లింల సంక్షేమానికి కట్టుబడి, ముస్లింల అభివృద్ధికి తోడ్పాటు అందజేస్తుందని నాగర్ కర్నూల్ జిల్లా గ్రంథాలయ చైర్మన్ లాయర్ రాజేందర్ పేర్కొన్నారు. గురువారం అచ్చంపేట ప్రజా భవన్ క్యాంప్ కార్యాలయంలో రంజాన్ మాసం పండుగ సందర్భంగా... ప్రభుత్వ పరంగా అందజేసే ముస్లిం రంజాన్ తోఫాలను ముస్లిం మహిళలకు జిల్లా గ్రంథాలయ చైర్మన్ రాజేందర్, మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు మార్కెట్ చైర్మన్ అంతటి రజిత మల్లేష్ చేతుల మీదుగా అందజేశారు . ఈ సందర్భంగా గ్రంథాలయ చైర్మన్ రాజేందర్ మాట్లాడుతూ.. ఎమ్మెల్యే డాక్టర్




వంశీకృష్ణ ఆదేశాల మేరకు ఈరోజు ప్రజాభవన్లో ముస్లిం మహిళలకు రంజాన్ తోఫా రూపంలో మహిళలకు అందజేయడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా ప్రభుత్వ పరంగా ఇచ్చే రంజాన్ తోఫాలను ప్రతి ఒక్కరికి పార్టీలకు అతీతంగా అందజేయాలని కార్యకర్తలకు నాయకులకు ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు, మాజీ ఎంపీపీ రామనాథం, గోపాల్ రెడ్డి, సీనియర్ నాయకురాలు శారదమ్మ, రంగాపూర్ దర్గా చైర్మన్ రఫిక్, ముస్లిం నాయకులు మూవీజ్, ఎండి సాదిక్ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు

# గూడెం గ్రామంలో రంజాన్ తోఫా కిట్ల పంపిణీ

**చిన్నంబావి, మార్చి 20 (ప్రజాజ్యోతి)**

చిన్నంబావి మండలం గూడెం గ్రామంలో రంజాన్ పండుగ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం అందించిన "రంజాన్ తోఫా" కిట్లను కాంగ్రెస్ పార్టీ నాయకులు శుక్రవారం ముస్లిం సోదర సోదరీమణులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా ముస్లిం సోదరులు మాట్లాడుతూ... ప్రతి సంవత్సరం ప్రభుత్వం అందించే రంజాన్ తోఫా తమకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. ఉపవాసాలతో పవిత్రంగా జరుపుకునే రంజాన్ పండుగకు ఈ కిట్లు ఎంతో సహాయపడతాయని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు క్యాతూరు రాముడు, పెద్ద నరసింహ, సుధాకర్ నాయుడు, కుమ్మరి బుచ్చన్న, ఎస్. వెంకటస్వామి, బత్తుల నారాయణ, పెద్ద గాలెన్న, డీలర్ వెంకటయ్య, కుర్మయ్య, శివుడు, మార్కం మల్లయ్య, పాతిమా, శాలిమియా,



ఖజాపాషా, ఖలీల్, చిన్న భాష, ముజాయిద్ తదితరులు పాల్గొన్నారు. అలాగే గ్రామంలోని ముస్లిం సోదర సోదరీమణులు పెద్ద సంఖ్యలో హాజరై రంజాన్ తోఫా కిట్లను స్వీకరించారు.

# ఎన్నో సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీలో పని చేసిన గుర్తింపు

## నాగర్ కర్నూల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులుగా రాము యాదవ్.

**కొల్లాపూర్ మార్చి 20 ప్రజా జ్యోతి**

కాంగ్రెస్ పార్టీ నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు వంశీకృష్ణ అధ్వారంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులుగా నియమించిన రాము యాదవ్,కొల్లాపూర్ మండలం రామాపురం గ్రామం వాస్తవులు రాము యాదవ్ జన్మస్థలం రామాపురం గ్రామం కొల్లాపూర్ మండలం నాగర్ కర్నూల్ జిల్లా. 2004 సంవత్సరం నుండి కాంగ్రెస్ పార్టీలో పనిచేస్తున్న రాము యాదవ్, కాంగ్రెస్ పార్టీలో అంచలంచలుగా ఎదిగి నాటి నుండి నేటి వరకు ఆయన జీవితాన్ని కాంగ్రెస్ పార్టీకి ధార దత్తం చేసి బడుగు బలహీన వర్గాల పేద ప్రజలకు అండగా నిలబడి. కష్టం వచ్చింది అన్న అన్న పిలుపుకు తక్షణమే కాకిలాగా వాలి ప్రజల సమస్యలు పరిష్కరించిన రాము యాదవ్. ఆయన చిన్న వయసులోనే రాజకీయ జీవితం మొదలుపెట్టారు, 2004 సంవత్సరం నుండి మొదలుపెట్టిన రాజకీయం నాటి నుండి నేటి వరకు కాంగ్రెస్ పార్టీతోనే సంబంధాలు పెట్టుకొని కాంగ్రెస్ పార్టీ జెండా భుజాలపై మూసి గ్రామ గ్రామాన కార్యకర్తలను ఏకం చేసి కార్యక్రమాలను అవలీలగా నిర్వహించారు ఆయన పార్టీ కార్యకర్తలను ఏకతాటి పైకి తీసుకువచ్చి మంచైనా చెడైనా కాంగ్రెస్ పార్టీలోనే ఉండి ఈరోజు ఆయనకు ఉన్నత స్థానం కల్పించింది అంటే కాంగ్రెస్ పార్టీ చేసిన సేవలే ఈరోజు కాంగ్రెస్ పార్టీ గుర్తించింది. అనంతరం అధిష్టానానికి ఏఐసీసీ అధ్యక్షులు రాహుల్ గాంధీ. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అనుమల రేవంత్ రెడ్డి, మంత్రి జూపల్లి కృష్ణారావు. ఆశీస్సులతో నాగర్ కర్నూల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుల అవకాశం కల్పించినందుకు కొల్లాపూర్ నియోజక వర్గంలో ఉన్న రామాపురం గ్రామ ప్రజల తరఫున కృతజ్ఞతలు కాంగ్రెస్ పార్టీకి తెలియజేశారు. పార్టీలో ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొని ఉద్యమాలు పోరాటాలు చేసి ప్రజలకు నేనున్నాను అని భరోసా కల్పించిన నాయకుడు రాము యాదవ్, ప్రజల ప్రతి సమస్యలో తాను ముందుండి ప్రజల సమస్యలు తీర్చిన నాయకుడే ఆయన అన్న రాము యాదవ్. కొల్లాపూర్ పట్టణంలో ప్రైవేటు ఇంగ్లీష్ మీడియం స్కూల్ స్థాపించి అందులో బడుగు బలహీన వర్గాల పేద పిల్లలకు అధిక ఫీజులులేకుండా,విద్యార్థులు ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఉచిత విద్యను అందించిన ప్రజా నాయకుడు రాము యాదవ్. ఆయనతోపాటు కల్లాపూర్ సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు స్టాంపుల వెంకటస్వామి ఉన్నారు.



# ఫ్రైడే--డ్రైడే యధావిధిగా

**చిన్నంబావి, మార్చి 20: (ప్రజాజ్యోతి)**

మండల పరిధిలోని కొప్పునూర్ ప్రభుత్వ ఎస్సీ బాలుర హాస్టల్లో శుక్రవారం ఉదయం "ఫ్రైడే--డ్రైడే" కార్యక్రమం యథావిధిగా నిర్వహించారు. హాస్టల్ వర్కర్లు, విద్యార్థులు కలిసి ప్రాంగణం మరియు పరిసరాలను శుభ్రం చేశారు. ఈ సందర్భంగా హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ రవీందర్ రెడ్డి మాట్లాడుతూ, ఎస్సెస్సీ పరీక్షల్లో ఇప్పటివరకు జరిగిన రెండు పరీక్షలను బాగా రాసిన విద్యార్థులను అభినందించారు. మిగతా పరీక్షలను కూడా ఇదే ఉత్సాహంతో రాయాలని సూచించారు. విద్య అనేది అనంత అవకాశాలకు తలుపులు తెరచే తాళం చెవి వంటిదని, దీని ప్రాముఖ్యతను గుర్తుంచుకుంటే లక్ష్యాలను సాధించవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ ఆఫీసర్ రవీందర్ రెడ్డి, వర్కర్లు నరేష్, గోవిందు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# మంత్రి కార్యాలయాన్ని ముట్టడి చేసిన ఆశ వర్కర్లు





**కొల్లాపూర్ మార్చి 20 ప్రజా జ్యోతి**

తమ సమస్యలను పరిష్కరించాలని ఆశ వర్కర్లకు నెలకు 18 వేలకు ఫిక్స్డ్ వేతనం ను ఇవ్వాలని కొల్లాపూర్ మంత్రి క్యాంపు కార్యాలయం ఆవరణలో సిఐటియు ఆధ్వర్యంలో మంత్రి క్యాంపు కార్యాలయాన్ని పుట్టడి చేసిన ఆశ వర్కర్స్, ఈ మేరకు అసెంబ్లీ సమావేశాలలో తీర్మానాలు చేయాలని డిమాండ్ చేస్తూ ఆశా వర్కర్లు శుక్రవారం రోజు కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రంలోని కొల్లాపూర్ శాసనసభ్యులు రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక సాంస్కృతిక పురావస్తు శాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు ఇల్లు క్యాంపు కార్యాలయము ను సిఐటియు నేతల ఆధ్వర్యం లో ముట్టడి చేశారు.

## మైనార్టీ కుటుంబాలకు "రంజాన్ తోఫా" అందజేత.

**చిన్నంబావి మార్చి 20 (ప్రజాజ్యోతి)**

రంజాన్ తోఫా కార్యక్రమం చిన్నంబావి మండలం పెద్ద మారూర్ గ్రామంలో శుక్రవారం నిర్వహించారు. రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఆదేశాల మేరకు గ్రామ మసీదు వద్ద ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ కేతపాగ జయమ్మ, ఉపసర్పంచ్ నరేష్ యాదవ్ కలిసి మైనార్టీ కుటుంబాలకు రంజాన్ కిట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాట్లాడుతూ సర్పంచ్ జయమ్మ, మైనారిటీల సంక్షేమం కోసం ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. ప్రస్తుత బడ్జెట్లో మైనారిటీల అభివృద్ధి కోసం భారీ నిధులు కేటాయించిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్, ఉపసర్పంచ్ కే. లక్ష్మయ్యతో పాటు మైనార్టీ పెద్దలు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# పాదయాత్రతో పోరాటం... 40 ఏళ్ల కల నెరవేరాలన్న ఆశ

**తిరుపతి యాత్ర ముగింపు -- పెబ్బేటి నారాయణరెడ్డికి ఘన స్వాగతం**

**అసెంబ్లీలో 98 జీ.ఓపై చర్చించాలంటూ డిమాండ్**

**67 గ్రామాల నిర్వాసితులకు న్యాయం చేయాలని విజ్ఞప్తి**

**"ఇప్పటికైనా న్యాయం చేయాలి" -- బాధితుల**



**చిన్నంబావి,మార్చి 20 ( ప్రజాజ్యోతి)**

శ్రీశైలం ప్రాజెక్ట్ కారణంగా దశాబ్దాలుగా అన్యాయానికి గురవుతున్న నిర్వాసితుల పోరాటం మరోసారి ఉద్యృతమైంది. 40 ఏళ్లుగా కొనసాగుతున్న తమ న్యాయపోరాటానికి ముగింపు పలకాలని ఆశిస్తూ కాలూర్ గ్రామానికి చెందిన 98 జీ.ఓ నిర్వాసితుడు పెబ్బేటి నారాయణరెడ్డి (74) తిరుపతికి పాదయాత్రగా వెళ్లి విజయవంతంగా తన యాత్రను పూర్తి చేసుకుని స్వగ్రామానికి చేరుకున్నారు. ఈ విషయం తెలిసిన వెంటనే గ్రామంలోని మరియు పరిసర ప్రాంతాల శ్రీశైలం నిర్వాసితులు ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా స్వాగతం పలికారు.యాత్ర అనంతరం మాట్లాడిన నిర్వాసితుల సంఘం నాయకులు, పెద్దలు ఈ పాదయాత్రను చారిత్రాత్మకంగా అభివర్ణించారు. దాగోజీ రావు నారాయణరెడ్డి మాట్లాడుతూ, శ్రీశైలం ప్రాజెక్ట్ నిర్మాణం వల్ల తమ ఊళ్లు కోల్పోయిన 67 గ్రామాల ప్రజలు ఇన్నేళ్లుగా ఉద్యోగాల కోసం ఎదురు చూస్తున్నారని తెలిపారు. ప్రభుత్వాలు మారినా, నాయకులు మారినా తమ సమస్య మాత్రం అలాగే ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి పరిస్థితుల్లో దేవుని సన్నిధిలో న్యాయం కోసం పాదయాత్ర చేయడం గొప్ప విషయమని కొనియాడారు.అలాగే, ఎన్నోసార్లు ప్రజాప్రతినిధులు, ఎమ్మెల్యేలు, మంత్రులు, ముఖ్యమంత్రులను కలిసి వినతిపత్రాలు ఇచ్చినా సమస్యకు శాశ్వత పరిష్కారం లభించకపోవడం నిర్వాసితుల్లో తీవ్ర నిరాశను కలిగించిందని పేర్కొన్నారు. జీవనోపాధి లేక ఇబ్బందులు పడుతున్న కుటుంబాలకు ఇప్పటికైనా ప్రభుత్వం దృష్టి సారించి ఉద్యోగ అవకాశాలు కల్పించాలని గట్టిగా కోరారు.

**అసెంబ్లీలో 98 జీ.ఓ అంశం ప్రస్తావించాలి**

ఈ సందర్భంగా నిర్వాసితులు రాష్ట్ర ప్రభుత్వాన్ని మరింత గట్టిగా కోరారు. ఇప్పుడు జరుగుతున్న అసెంబ్లీ సమావేశాల్లో శ్రీశైలం నిర్వాసితుల 98 జీ.ఓ అంశాన్ని ప్రస్తావించి చర్చించాలంటూ మంత్రి జూపల్లి కృష్ణారావును విన్నవించారు. ముఖ్యమంత్రి స్వయంగా జోక్యం చేసుకుని నిర్వాసితుల



సమస్యలను పరిష్కరించాలని, 40 ఏళ్లుగా కొనసాగుతున్న ఈ పోరాటానికి ముగింపు పలకాలని డిమాండ్ చేశారు."ఇప్పటికైనా న్యాయం చేయాలి" – – నిర్వాసితుల గళం దశాబ్దాలుగా కష్టాలు, కన్నీటి గాథల మధ్య జీవిస్తున్న తమ జీవితాల్లో వెలుగులు నింపాలని ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని నిర్వాసితులు ఒకే స్వరంతో కోరారు. "ఇప్పటికైనా న్యాయం చేయాలి" అనే నినాదంతో మరోసారి తమ గళాన్ని వినిపించారు.ఈ కార్యక్రమంలో నిర్వాసితుల సంఘం సభ్యులు దాగోజీ రావు, రంగస్వామి, ఎస్. శ్రీనివాసులు, యాపర్ల దామోదర్ నాయుడు, చెల్లపాడు నరసింహ, జహంగీర్ భాషా, గూడెం రాఘవేంద్ర శెట్టి, విష్ణు సాగర్, బాలస్వామి, శాంతయ్య, రాజు శెట్టి, హుస్సేన్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# వెల్దండ మండలంలో అభివృద్ధి పనులపై అదనపు కలెక్టర్ సమీక్ష

**వెల్దండ (ప్రజా జ్యోతి)మార్చి 20:**

వెల్దండ మండలం చొక్కన్న పల్లి గ్రామంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద సాగు చేస్తున్న మునగ తోటను అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) జి.వి. శ్యాం ప్రసాద్ లాల్ శుక్రవారం పరిశీలించారు. తోట నిర్వహణ, మొక్కల పెరుగుదల, నీటి వినియోగం వంటి అంశాలను సమగ్రంగా పరిశీలించి, రైతులకు మరింత సాంకేతిక మార్గదర్శకత అందించాలని అధికారులకు సూచించారు. అనంతరం బొల్లంపల్లి గ్రామంలో ఉపాధి హామీ పథకం ద్వారా నిర్మించిన క్యాటిల్ షెడ్ను సందర్శించి, పశుసంవర్ధక కార్యకలాపాలకు ఇది ఉపయోగకరంగా ఉండేలా నిర్వహణపై దృష్టి పెట్టాలని పేర్కొన్నారు. అలాగే గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్లను పరిశీలించి, పనుల నాణ్యతను కాపాడుతూ, నిర్దేశిత గడువులోగా పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు.గుండాల గ్రామంలో ఉపాధి హామీ పథకం ద్వారా నిర్మించిన సామూహిక మరుగుదొడ్ల సముదాయమునును పరిశీలించారు.

ఈ సందర్భంగా గ్రామస్థులతో మాట్లాడిన ఆయన, ప్రభుత్వ పథకాల



ప్రయోజనాలను సమర్థవంతంగా వినియోగించుకోవాలని సూచించారు. పనుల్లో పారదర్శకత, నాణ్యత, సమయపాలన పాటించడం అత్యంత ముఖ్యమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డి.ఆర్.డి.ఓ, ఎంపీడీవో, ఎంపీవో, ఈసీ, టీఏలు మరియు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# సుంకులమ్మ తల్లికి బోనం కుండ ఎత్తిన సర్పంచ్ కాటం వెంకటలక్ష్మి

**కొల్లాపూర్ మార్చి 20 ప్రజా జ్యోతి**

ప్రతి సంవత్సరం ఉగాది పర్వదినం సందర్భంగా సుంకులమ్మ తల్లికి బోనం సమర్పించడం ఆనవాయితీగా వస్తుంది అందులో భాగంగానే సోమశిల గ్రామ సర్పంచ్ కాటం వెంకటలక్ష్మి వెంకటస్వామి వారి అధ్వర్యంలో ఎస్సీ కాలనీ ప్రజలందరూ ఎల్లమ్మ గుడి నుండి సుంకులమ్మ గుడి వరకు డి జె మోతలతో డప్పు సప్పులతో సుంకులమ్మ తల్లికి బోనాలు సమర్పించారు. ఈ సందర్భంగా సోమశిల సర్పంచ్ కాటం వెంకటలక్ష్మి వెంకటస్వామి గారు సోమశిల గ్రామంలోని ప్రజలందరూ పాడి పంటలతో సుఖ సంతోషాలతో ఉండాలని మరియు వారు కోరుకున్న కోరికలు నెరవేరాలని సుంకులమ్మ తల్లిని వేడుకున్నారు



# ఇందిరమ్మ ఇల్లు నిర్మాణానికి భూమి పూజ



**వెల్దండ (ప్రజా జ్యోతి)మార్చి 20:**

కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఇందిరమ్మ ఇంటి పథకంలో భాగంగా వెల్దండ కేంద్రానికి చెందిన గోరటి నాగమ్మ కు మంజూరైన ఇందిరమ్మ ఇంటి నిర్మాణ కార్యక్రమానికి శుక్రవారం గ్రామ సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్ భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇండ్ల పథకం ఇండ్లు లేని నిరుపేదల పాలిట ఒక గొప్ప వరం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బస్సమోని శ్రీను ముదిరాజ్, వార్డు సభ్యులు ముదిగొండ కవిత రమేష్, శేఖర్, నాయకులు కొయ్యల పుల్లయ్య, పురుషోత్తం చారి, ఆనంద్, శ్రీనివాస్, మట్ట భరత్ గౌడ్, కొండల్ తదితరులు పాల్గొన్నారు.

# మైనార్టీలకు రంజాన్ తోఫా కిట్ల పంపిణీ



**వెల్దండ (ప్రజా జ్యోతి) మార్చి 20 :**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో పేద ముస్లింలకు అందిస్తున్న రంజాన్ కిట్ల ను కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఆదేశాలతో శుక్రవారం వెల్దండ మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ ఆవరణలో సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్ రంజాన్ తోఫా కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ యాదమ్మ మాట్లాడుతూ, రంజాన్ పండుగను ప్రతి ఒక్కరూ ప్రశాంతంగా జరుపుకోవాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బస్సమోని శ్రీను ముదిరాజ్, వార్డు సభ్యులు ముదిగొండ కవిత రమేష్, కిష్టాలు, మారేపల్లి మంజుల శ్రీను, శేఖర్, వెంకటేష్, మల్లీశ్వరి రంగనాథం, నాయకులు కొయ్యల పుల్లయ్య, ఈదులపల్లి శీను, తుంగ శీను, మట్ట భరత్ గౌడ్, మైనార్టీ నాయకులు అమీద్, రషీద్, కలీం, మన్సూర్, ఖలీల్, తదితర నాయకులు ఉన్నారు.

# కొప్పునూర్ గ్రామంలో కబడ్డీ పోటీలు

**చిన్నంబావి, మార్చి 20 (ప్రజాజ్యోతి)**

మండలంలోని కొప్పునూర్ గ్రామంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఉగాది, కనుమ పండుగల సందర్భంగా కబడ్డీ పోటీలు నిర్వహించారు. యువత నుంచి పోటీలకు మంచి స్పందన లభించింది. ఫైనల్లో భరత సింహా జట్టు విజేతగా నిలిచి రూ.2000 నగదు బహుమతిని ఉల్వాల మహేశ్వర్ రెడ్డి, దేగ శేఖర్ యాదవ్ అందజేశారు. రవితేజ జట్టు ద్వితీయ స్థానంలో నిలిచి రూ.1000 నగదు బహుమతిని తగరం ఉగ్ర నరసింహ అందించారు.

ఈ యొక్క కార్యక్రమంలో భారత రాష్ట్ర సమితి నాయకులు... ఆరవ వార్డు మెంబర్ బడికెల సత్యనారాయణ, 12వ వార్డు మెంబర్ బిజినముల జగదీష్, కత్తి నారాయణ, తగరం వకీల్ బాలకిష్టయ్య, తగరం నాగరాజు, హిట్లర్ నరసింహ, తగరం మద్దిలేటి, కత్తి రాజు, తగరం గోపాల్, దేవరపోగు శివ కేసిరెడ్డి దినేష్ రెడ్డి, కంది సుమంత్, బండారి శివ, బూర్గ బాలు, ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.



# నర్వలో సీసీ రోడ్డుకు భూమి పూజ చేసిన బిజెపి నాయకులు

**నర్వ మార్చి 20 ప్రజాజ్యోతి**

మహబూబ్నగర్ జిల్లా ఎంపీ డీకే అరుణమ్మ, కృషితో ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా నర్వ గ్రామానికి మంజూరైన సీసీ రోడ్డు నిర్మాణానికి శుక్రవారం 11వ వార్డులో బిజెపి నాయకుల ఆధ్వర్యంలో భూమి పూజ చేశారు, ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ గ్రామంలో నూతనంగా ఎన్నికైన 10,11 వ వార్డు మెంబర్లు లక్ష్మి శ్రీనివాస్,, పల్లె భాగ్యమ్మ రాంరెడ్డి గారి చేత 10 వ వార్డులోని చిన్న ఆంజనేయస్వామి దగ్గర నుండి జెడ్పిహెచ్ఎస్ ఉన్నత పాఠశాల వరకు 100 మీటర్ల రోడ్డుకు వారు 5నుండి జెడ్పిహెచ్ఎస్ ఉన్నత పాఠశాల వరకు 100 మీటర్ల రోడ్డుకు వారు 5 లక్షల నిధులతో భూమి పూజ చేయించిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ బంగ్ల లక్ష్మికాంత్ రెడ్డి గారు మాట్లాడుతూ వీలైనంత త్వరగా సీసీ రోడ్ పూర్తి చేసి ఎంబీ రికార్డు చేయాలనీ కోరారు.ఇట్టి కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు అజిత్ రెడ్డి గారు, ప్రధాన కార్యదర్శి విజయ్ రామ్ గారు,నర్వ మాజీ సర్పంచ్ లు డాక్టర్ వెంకటేశ్వర్ రావు గారు,కుర్మా రెడ్డి గారు,సంధ్యా ఆంజనేయులు గారు,గ్రామ పెద్దలు గౌరారెడ్డి గారు, బొజ్జి రెడ్డి గారు,తిమ్మక్కొళ్ళ రాములు గారు,ూజ మెంబర్ నీరజ్ గారు,జిల్లా కౌన్సిల్ మెంబర్లు లలితమ్మ గారు,అంజి ముదిరాజ్ గారు,చిన్న



వెంకటన్న గారు,పెద్ద రాములు గారు,గంగామోళ్ళ నర్సిమ్మ గారు, డోంగ్ల్ చెంద్రి గారు,నజీర్ గారు,వెంకటేశ్వర్ రెడ్డి గారు,భూత్ అధ్యక్షులు కిష్టా రెడ్డి గారు, బండి అయ్యలు గారు, రాంరెడ్డి గారు, హన్మంత్ రెడ్డి గారు, బొజ్జన్న గారు,దాసరి కొండన్న గారు,పెద్ద అప్పి గారు,చిన్న అయ్యన్న గారు,డ్రైవర్ కొండన్న గారు, అంజి గారు, దేవన్న గారు,కావలి కొండన్న గారు, తిమ్మక్కొళ్ళ కొండన్న గారు తది తరులు పాల్గొన్నారు.

# గురుకుల పాఠశాలపై కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

**విద్యార్థుల సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి -- తక్షణ చర్యలకు ఆదేశాలు**



**మహబూబ్‌నగర్, మార్చి 20 ( ప్రజా జ్యోతి బ్యూరో )**

దేవరకద్ర పట్టణంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాల, కళాశాలలో విద్యార్థులకు మెరుగైన మౌలిక వసతులు కల్పించాలని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా ఆదేశించారు.శుక్రవారం కలెక్టర్ దేవరకద్ర సాంఘిక సంక్షేమ శాఖకు చెందిన బాలుర గురుకుల పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఉన్న మౌలిక వసతులను సమగ్రంగా పరిశీలించారు. కంప్యూటర్ గదిని సందర్శించి పనిచేస్తున్న కంప్యూటర్ల సంఖ్యపై వివరాలు తెలుసుకున్నారు. అనంతరం తరగతి గదులు, డార్మిటరీలు, డైనింగ్ హాల్‌ను పరిశీలించి విద్యార్థుల పరిస్థితిని అంచనా వేశారు. విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని రుచి చూసి నాణ్యతపై సంతృప్తి వ్యక్తం చేశారు. అద్దె భవనంలో నిర్వహిస్తున్న ఈ పాఠశాలలో కొన్ని గదుల్లో ఫ్యాన్‌లు సరిగా పనిచేయకపోవడం గమనించిన కలెక్టర్, వేసవి కాలంలో విద్యార్థులకు ఇబ్బందులు కలగకుండా వెంటనే మరమ్మతులు చేయాలని ఆదేశించారు. అన్ని ఫ్యాన్‌లు సక్రమంగా పనిచేసేలా చూడడంతో పాటు, అవసరమైన మౌలిక వసతులను కల్పించాలని ప్రిన్సిపాల్ శ్రీనివాసులకు సూచించారు.

# బడ్జెట్ కేటాయింపుల్లో విద్య,వైద్యానికి మొండి చెయ్యి

**- పి వై ఎల్ జిల్లా అధ్యక్షులు.బీరెల్లి దానయ్య**

**- నిరుద్యోగులను విస్మరించిన రేవంత్ రెడ్డి సర్కార్.**

గద్వాల (ప్రజా జ్యోతి) మార్చి 20:విద్యార్థులకు నిరుద్యోగులకు తీవ్రమైన అన్యాయం

ఊసేలేని జాబ్ క్యాలెండర్ నిరుద్యోగ భృతి బి.ఆర్.అంబేద్కర్, మహాత్మ ఓవర్సీస్ విదేశీ విద్యకు నిధులు కాలి

పి.వై.ఎల్.గద్వాల జిల్లా అధ్యక్షుడు బీరెల్లి దానయ్య జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ..3.24 లక్షల కోట్ల బడ్జెట్‌లో విద్యకు కేవలం 8.22% మాత్రమే.తెలంగాణ రాష్ట్ర బడ్జెట్‌లో విద్యారంగానికి కాంగ్రెస్ ప్రభుత్వం మరోసారి మొండి చెయ్యి చూపించింది.3,24,234 కోట్ల భారీ రాష్ట్ర బడ్జెట్‌లో విద్యారంగానికి కేటాయించిన నిధులు కేవలం 26,674 కోట్లే. అంటే మొత్తం బడ్జెట్‌లో సుమారు 8.22% మాత్రమే.2025--26 ఆర్థిక సంవత్సరంలో 7.6% కేటాయించగా 2026--27లో అది కేవలం 8.22%కు మాత్రమే.ప్రభుత్వం విద్యారంగంపై చూపుతున్న నిర్లక్ష్యానికి నిదర్శనం.ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ తన మేనిఫెస్టోలో విద్యారంగానికి 15% నిధులు కేటాయిస్తామని ఘనంగా హామీ ఇచ్చినా, ఆ హామీని మళ్లీ విస్మరించింది.హామీలు ఇచ్చి గాలికి వదిలేసిన ప్రభుత్వం విద్యార్థుల నమ్మకాన్ని ద్రోహం చేసింది.దేశంలోని నాగాలాండ్ త్రిపుర వంటి రాష్ట్రాలు విద్యకు సుమారు 20% వరకు నిధులు కేటాయిస్తూ ముందంజలో ఉంటే, ప్రజా ప్రభుత్వం,విద్యార్థి ప్రభుత్వం అని చెప్పుకునే తెలంగాణ ప్రభుత్వం మాత్రం విద్యారంగానికి తగిన ప్రాధాన్యత



ఇవ్వకపోవడం ఆందోళనకరం.రాష్ట్ర భవిష్యత్తు విద్యపై ఆధారపడి ఉంటుంది. అలాంటి కీలక రంగాన్ని నిర్లక్ష్యం చేయడం అనేది విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలాడటమే.అదేవిధంగా గురుకులల ఊసే లేదు.తులం బంగారం మోసం మోసం నిరుద్యోగులకు రెండు లక్షల ఉద్యోగాలు మోసం మోసం మహిళలకు రూ. 2,500 మోసం మోసం

వృద్ధులకు రూ.4,000 ఫించన్ మోసం.మోసం!

6 నెలల్లో పీఆర్సీ మోసం మోసం

బడ్జెట్ మొత్తం మోసం మోసం ఐదు లక్షల విద్య భరోసా కార్డుకు బడ్జెట్ కేటాయించలేదు.ఎస్సీ ఎస్టీ విద్యార్థులకు రావాల్సిన స్కాలర్షిప్ల గురించి బడ్జెట్లో ప్రస్తావన లేదు.ఇది విద్యార్థులను నిరుద్యోగులను మోసం చేసే మోసపూరితమైన బడ్జెట్ అని అన్నారు నిరుద్యోగులను నిట్ట నిలువ ముంచుతున్న రేవంత్ రెడ్డి సర్కార్ కి త్వరలోనే బుద్ధి చెప్పమని హెచ్చరిస్తూ డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జమ్మిచేడు కార్తీక్ ,కోళ్ల అంజి, నాగరాజ్ ,దొరబాబు, తదితరులు పాల్గొన్నారు.

# నూతన జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్‌ను కలిసిన ఎస్పీ



నారాయణపేట నియోజకవర్గం ప్రతినిధి మార్చ్ 20 (ప్రజా జ్యోతి)

నారాయణపేట జిల్లాకు ఇటీవల నూతనంగా నియమితులైన జిల్లా కలెక్టర్ శ్రీ ప్రతీక్ జైన్ ని జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఘూా శుక్రవారం రోజు కలెక్టర్ కార్యాలయంలో పూల మొక్క అందించి మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా అధికారులు జిల్లా పరిపాలన, శాంతి భద్రతల పరిరక్షణ, ప్రజా సమస్యల పరిష్కారం వంటి అంశాలపై పరస్పరం చర్చించుకున్నారు. జిల్లాలో చట్టవ్యవస్థను మరింత బలోపేతం చేయడం, ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు సమన్వయంతో పని చేసిజిల్లా అభివృద్ధి, ప్రజల సంక్షేమం దిశగా పరిపాలన మరియు పోలీస్ శాఖలు సమిష్టిగా కృషి చేస్తామని నూతన కలెక్టర్ నాయకత్వంలో జిల్లా మరింత అభివృద్ధి సాధిస్తుందని ఆకాంక్షించారు.

# విద్యార్థులకు చదరంగం మెలకువలు నేర్పండి

**"చెస్‌తో ఏకాగ్రత -- ఆలోచనా శక్తి పెంపు"**

నారాయణపేట నియోజకవర్గం ప్రతినిధి మార్చ్ మార్చి 20 (ప్రజా జ్యోతి)

నారాయణపేట జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల గ్రౌండ్‌లో పాలమూరు ఎన్ఆర్ఐ ఫోరం మరియు జిల్లా విద్యాశాఖ సంయుక్త ఆధ్వర్యంలో జిల్లాలోని అన్ని పాఠశాలల వ్యాయామ ఉపాధ్యాయులకు ఒకరోజు చదరంగం శిక్షణ కార్యక్రమం నిర్వహించబడింది.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారులు ఏఎంఓ విద్యాసాగర్, సిఎంఓ రాజేందర్ కుమార్, ఎస్ఓ నాగార్జున రెడ్డి, అంతర్జాతీయ చెస్ ట్రైనర్ ప్రవీణ్ కుమార్, జిల్లా చెస్ కోఆర్డినేటర్ వీరుమల్లేష్ పాల్గొన్నారు.

**"చెస్ అనేది మేధస్సును పదును పెట్టే సాధనం"**

ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, చెస్ విద్యార్థుల్లో ఏకాగ్రత, ఆలోచనా శక్తి, నిర్ణయ సామర్థ్యాన్ని పెంపొందించే మానసిక క్రీడ అని ఏ ఎమ్ ఓ విద్యాసాగర్ తెలిపారు.

**"మొబైల్‌కు దూరం -- పుస్తకాలకు దగ్గరం"**

చెస్ ఆడడం వల్ల విద్యార్థులు మొబైల్ వినియోగానికి దూరమై, పుస్తక



పఠనంపై ఆసక్తి పెంపొందించుకుంటారని రాజేంద్ర కుమార్ పేర్కొన్నారు.

"గణితంలో లాజికల్ థింకింగ్‌కు చెస్ తోడ్పాటు"

చెస్ ద్వారా లాజికల్ థింకింగ్ పెరిగి, గణితంలో మరియు చదువులో మెరుగైన ఫలితాలు సాధించవచ్చని నాగార్జున రెడ్డి వివరించారు.

"ప్రతి పాఠశాలలో చెస్‌కు ఒకరోజు కేటాయించాలి"

ప్రతి పాఠశాలలో వారానికి కనీసం ఒకరోజు చెస్ ఆటకు కేటాయించాలని సూచించారు.

"ప్రతి కదలికలో ఆలోచన అవసరం"

అంతర్జాతీయ చెస్ శిక్షణ నిపుణులు ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ, చెస్‌లో ప్రతి కదలిక ముందస్తు ఆలోచనతో ఉండాలని, ఇది విద్యార్థుల్లో ఓర్పు, ప్రణాళికా దృష్టి, సమస్యల పరిష్కార నైపుణ్యాలను పెంచుతుందని తెలిపారు. ఆయన ప్రొజెక్టర్ ద్వారా చదరంగం బోర్డు నిర్మాణం, ప్రాథమిక నియమాలు, చెస్ నోటేషన్ విధానం, పోటీలు నిర్వహణ పద్ధతులను వివరించారు.

ఈ కార్యక్రమానికి సహకరించిన పాలమూరు ఎన్ఆర్ఐ ఫోరం సభ్యులు బొల్లం కృష్ణ కిషోర్, అరుణ్ కుమార్, మలేల మురళీధర్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. చెస్ శిక్షకులు శ్రీ ప్రవీణ్ గారికి వ్యాయమ ఉపాధ్యాయులు శాలువా తో సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఎస్‌జిఎఫ్ సెక్రటరీ శ్రీనివాస్ రెడ్డి, జిల్లా టెక్స్ట్ బుక్ ఇంచార్జీ సాయి నాథ్ మరియూ జిల్లా కోఆర్డినేటర్ వీర మల్లేష్, వాలంటీర్ మహిపాల్‌తో పాటు జిల్లాలోని అన్ని పాఠశాలల వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇండ్ల పనులు వేగవంతం చేయాలి

## - అదనపు కలెక్టర్ ఆదేశం
## -జూన్ 2 నాటికి టాప్-5 లక్ష్యం గా పనులు పూర్తి చేయాలి



మహబూబ్‌నగర్, మార్చి 20 ( ప్రజా జ్యోతి బ్యూరో ) జిల్లాలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను వేగవంతం చేసి నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని ఇంచార్జ్ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో హౌసింగ్ ప్రాజెక్ట్ డైరెక్టర్ వెంకట్ ఉపేందర్ రెడ్డితో కలిసి అసిస్టెంట్ ఇంజనీర్లు (ఏఈలు), డిప్యూటీ ఇంజనీర్లు, హౌసింగ్ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి గ్రామాన్ని ఇంజనీర్లు క్రమం తప్పకుండా సందర్శించి నిర్మాణ పనుల పురోగతిని పర్యవేక్షించాలని, రోజువారీ నివేదికలు సమర్పించాలని సూచించారు. ఎక్కడైనా నిర్మాణ పనులు ఆగిపోయి ఉంటే, ఏఈలు లబ్ధిదారులను కలిసి చైతన్యపరచాలని, మేస్త్రీలతో సమావేశాలు నిర్వహించి పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. జిల్లాలో మొత్తం 10,555 ఇళ్లు మంజూరు కాగా, అందులో 7,898 ఇళ్లు మార్కింగ్ పూర్తి అయినట్లు అధికారులు తెలిపారు. మిగిలిన ఇళ్లను వెంటనే గ్రౌండింగ్ చేయించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. స్లాబ్ స్థాయికి చేరుకున్న ఇళ్ల పనులు ఎందుకు ఆలస్యం అవుతున్నాయని అదనపు కలెక్టర్ ప్రశ్నించారు. సమస్యలను గుర్తించి తక్షణమే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. లబ్ధిదారులు, మేస్త్రీలు, కార్మికులతో సమన్వయం పెంచి పనులు వేగవంతం చేయాలని సూచించారు. ఇసుక లేదా ఇతర నిర్మాణ సామగ్రి కొరత ఉంటే వెంటనే పరిష్కరించాలని, రెవెన్యూ శాఖ ద్వారా సరఫరా సులభతరం చేస్తామని తెలిపారు. ఇందుకు తహసీల్దార్లకు అవసరమైన సూచనలు ఇవ్వనున్నట్లు చెప్పారు. ప్రతి ఇల్లు రూ. 5 లక్షల వ్యయం మించకుండా నిర్మాణ ప్రణాళిక రూపొందించాలని ఇంజనీర్లకు సూచించారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఏప్రిల్ 20 నుంచి 26 వరకు సంక్షేమ వారంలో కనీసం 1,300 ఇళ్లకు గృహప్రవేశాలు నిర్వహించాలని లక్ష్యంగా నిర్ణయించారు. అలాగే జూన్ 2 నాటికి మిగిలిన ఇళ్లన్నీ పూర్తి చేయాలని దిశానిర్దేశం చేశారు. ప్రస్తుతం జిల్లాలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో 21వ స్థానంలో ఉన్నామని, జూన్ 2 నాటికి టాప్-5లోకి తీసుకురావాలని అధికారులకు స్పష్టం చేశారు. ఇకపై ప్రతిరోజు ఏఈలు, ఎంపీడీఓలు, హౌసింగ్ అధికారులతో సమీక్షలు నిర్వహించి పురోగతిని పర్యవేక్షిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో హౌసింగ్ ప్రాజెక్ట్ డైరెక్టర్ వెంకట్ ఉపేందర్ రెడ్డి, అసిస్టెంట్ ఇంజనీర్లు, డిప్యూటీ ఇంజనీర్లు, ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# గెలిచిన ప్రైజ్ మనీని తల సేమియా వ్యాధితో బాధపడుతున్న పాపకు అందజేసిన క్రికెట్ విజేతలు

**నారాయణపేట నియోజకవర్గం ప్రతినిధి మార్చ్ 20 (ప్రజా జ్యోతి)**



నారాయణపేట మండలం బండ గుండ గ్రామంలో బిపిఎల్ టోర్నమెంట్ నిర్వహించిన టోర్నమెంట్లో బండగోండా గ్రామ లో క్రీడాకారులు విజేతగా నిలిచి పదివేల బహుమతులు అందుకున్నారు, మద్దూరు మండలం చెన్నారెడ్డి పల్లి గ్రామానికి చెందిన బీద కుటుంబానికి చెందిన చిన్న పాప తల సేమియా తో బాధపడుతున్న విషయాన్ని తెలుసుకున్న క్రీడాకారులు గెలుచుకున్న ప్రైజ్ మనీ మొత్తం ఆస్పత్రి ఖర్చుల నిమిత్తం చిన్న పాపకి బిపిఎల్ బండ గుండ ప్రైమర్ లీగ్ కృష్ణారెడ్డి అండ్ టీం మనీ ప్రైస్ ఆ చిన్న పాపకు 10000 బహుకరించడం జరిగింది, ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ రామచంద్ర మాట్లాడుతూ నిజంగా క్రీడాకారులు గొప్ప సాయాన్ని అందించారని అలాంటి క్రీడాకారుల ను ప్రత్యేకంగా గ్రామం తరపున అభినందిస్తున్నామని అన్నారు ప్రతి ఒక్కరు మానవత్వం చాటుకోవాలని, మిగతా క్రీడాకారులకు గ్రామ యువకులకు వారు తెలియజేశారు, కార్యక్రమంలో గ్రామ యువకులు క్రీడాకారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల ఫోటోల్లో నిర్లక్ష్యం

## - మున్సిపల్ మేనేజర్‌కు షోకాజ్ నోటీస్
## -దేవరకద్రలో కలెక్టర్ తనిఖీ
## - లబ్ధిదారుల బిల్లులపై తక్షణ చర్యలకు ఆదేశాలు

**మహబూబ్‌నగర్, మార్చి 20 ( ప్రజా జ్యోతి బ్యూరో )**

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ దశల ఫోటోలను యాప్‌లో నమోదు చేయడంలో నిర్లక్ష్యం వహించిన దేవరకద్ర మున్సిపాలిటీ మేనేజర్‌కు, ఏడవ వార్డ్ అధికారికి షోకాజ్ నోటీస్ జారీ చేయాలని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా ఆదేశించారు.
శుక్రవారం దేవరకద్ర పట్టణంలోని 7వ వార్డులో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా నిర్మాణం పూర్తయిన ఇళ్లకు నాల్గవ విడత నిధులు విడుదల కాలేదని లబ్ధిదారులు తెలియజేశారు. దీనిపై విచారణ జరిపిన కలెక్టర్, టెక్నికల్ సమస్య ఉందని చెప్పి మున్సిపల్ కమిషనర్‌ను తప్పుదోవ పట్టిస్తూ, యాప్‌లో ఫోటోలు అప్లోడ్ చేయడంలో సుమారు నెలరోజులుగా జాప్యం జరుగుతున్నట్లు గుర్తించారు. అయితే యాప్‌లో ఎలాంటి సాంకేతిక సమస్య లేదని కలెక్టర్ స్వయంగా పరిశీలించి నిర్ధారించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి సంబంధించిన ఫోటోలను దశల వారీగా సమయానికి యాప్‌లో నమోదు చేయాలని, ఇకపై ఇలాంటి నిర్లక్ష్యం వహిస్తే సంబంధిత పంచాయతీ కార్యదర్శులు, మున్సిపల్ వార్డ్ అధికారులపై క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. దేవరకద్ర పట్టణంలో మొత్తం 67 ఇందిరమ్మ ఇళ్లు మంజూరయ్యాయని అధికారులు తెలిపారు. వీటిలో కొన్ని ఇళ్లు వివిధ దశల్లో ఉండగా, 7వ వార్డులో నిర్మాణం పూర్తయిన శిరీష, నర్సమ్మ, లక్ష్మమ్మ ఇళ్లను కలెక్టర్ సందర్శించారు. లబ్ధిదారులతో మాట్లాడి నిర్మాణ ప్రారంభం, వ్యయం, బిల్లుల చెల్లింపులపై వివరాలు తెలుసుకున్నారు. లబ్ధిదారులు ఇప్పటివరకు రూ. 3,40,000 వరకు చెల్లింపులు అందుకున్నామని, గృహప్రవేశం పూర్తి చేసినప్పటికీ చివరి దశ బిల్లు పెండింగ్‌లో ఉందని తెలిపారు. దీనిపై స్పందించిన కలెక్టర్ వెంటనే ఫోటోలు అప్లోడ్ చేసి పెండింగ్ బిల్లులను విడుదల చేయాలని అధికారులకు ఆదేశించారు. ఈ తనిఖీలో మున్సిపల్ కమిషనర్ నరేష్ బాబు, ఎంపీడీఓ శ్రీనివాస రావు తదితర అధికారులు పాల్గొన్నారు.



# భారత సైన్యంలో అగ్నివీర్ నియామకాలకు దరఖాస్తులు ప్రారంభం

## ఏప్రిల్ 1 వరకు అవకాశం -- యువతకు కీలక సూచనలు

**మహబూబ్‌నగర్, మార్చి 20 ( ప్రజా జ్యోతి బ్యూరో )**

భారత సైన్యంలో వివిధ అగ్నివీర్ కేటగిరీలలో నియామకానికి సంబంధించిన ఆన్‌లైన్ నమోదు, దరఖాస్తు ప్రక్రియ ప్రారంభమైనట్లు అధికారులు తెలిపారు. నియామక సంవత్సరం 2027కు సంబంధించిన ఈ ప్రక్రియ యువతకు సువర్ణావకాశంగా భావిస్తున్నారు. ఫిబ్రవరి 13, 2026న విడుదలైన నోటిఫికేషన్ ప్రకారం, సికింద్రాబాద్ ఆర్మీ రిక్రూటింగ్ ఆఫీస్ పరిధిలోని తెలంగాణ రాష్ట్రంలోని 33 జిల్లాల అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నారు. ఇందులో మహబూబ్‌నగర్ సహా అన్ని జిల్లాల అభ్యర్థులు అర్హతల మేరకు దరఖాస్తు చేసుకోవచ్చు.
ఈ నియామకాలు అగ్నివీర్ జనరల్ డ్యూటీ, అగ్నివీర్ టెక్నికల్, అగ్నివీర్ క్లర్క్/స్టోర్ కీపర్ టెక్నికల్, అగ్నివీర్ ట్రేడ్స్‌మన్ (10వ తరగతి), అగ్నివీర్ ట్రేడ్స్‌మన్ (8వ తరగతి) విభాగాల్లో నిర్వహించబడతాయి. అభ్యర్థులు తమ అర్హతల ఆధారంగా ఏ రెండు కేటగిరీలకు దరఖాస్తు చేసుకునే అవకాశం ఉంది. అగ్నివీర్ అభ్యర్థుల గరిష్ట వయోపరిమితిని 22 సంవత్సరాలకు పెంచారు. ఆన్‌లైన్ కామన్ ఎంట్రన్స్ పరీక్ష తెలుగు సహా 13 భాషల్లో నిర్వహించబడనుంది. ఐటీ ఐ, డిప్లొమా, ఎన్ సీసీ అర్హతలు ఉన్న అభ్యర్థులకు అదనపు మార్కులు కేటాయించబడతాయి.
దరఖాస్తులు కేవలం అధికారిక వెబ్‌సైట్ www.joinindianarmy.nic.in ద్వారా మాత్రమే సమర్పించాలి. దరఖాస్తుల చివరి తేదీ ఏప్రిల్ 1, 2026గా నిర్ణయించారు. ఆన్‌లైన్ కామన్ ఎంట్రన్స్ పరీక్ష తాత్కాలికంగా జూన్ 1 నుంచి జూన్ 15, 2026 వరకు నిర్వహించబడనుంది. అడ్మిట్ కార్డులు అదే వెబ్‌సైట్ నుండి డౌన్‌లోడ్ చేసుకోవాలి. అభ్యర్థులు తాజా సమాచారం కోసం అధికారిక వెబ్‌సైట్‌ను తరచూ పరిశీలిస్తూ, తమ ఈ-మెయిల్ ఐడీలను చెక్ చేసుకోవాలని సూచించారు. మరిన్ని వివరాల కోసం సికింద్రాబాద్ ఆర్మీ రిక్రూటింగ్ ఆఫీస్‌ను 040-27740059

# ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మణికొండలో ప్రత్యేక వైద్య శిబిరం

## రోగులతో మాట్లాడిన వైద్యాధికారులు -- సేవలపై సమీక్ష



**మహబూబ్‌నగర్, మార్చి 20 ( ప్రజా జ్యోతి బ్యూరో )**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న "ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక" 99 రోజుల కార్యాచరణలో భాగంగా మణికొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రత్యేక వైద్య సేవల శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని స్థానిక సర్పంచ్ రాజేశ్వరి, ఎంపీడీఓ మరియు ఇతర ప్రజాప్రతినిధులు ప్రారంభించారు. శిబిరంలో గ్రామ ప్రజలకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన చికిత్సలు అందించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్యారోగ్య శాఖాధికారి డాక్టర్ కృష్ణ, డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ శశికాంత్ మణికొండ పి. హెచ్‌సిని సందర్శించి అక్కడ జరుగుతున్న ప్రత్యేక వైద్య సేవలను పర్యవేక్షించారు. రోగులతో నేరుగా మాట్లాడి అందుతున్న వైద్య సేవలపై అభిప్రాయాలు తెలుసుకున్నారు.
ప్రజలకు సమయానికి నాణ్యమైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని, ఇలాంటి శిబిరాలను మరింత విస్తృతంగా నిర్వహించాలని వైద్యాధికారులు సూచించారు.

# ముస్లిం సోదరులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు

**జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్**

**ఈద్గా వద్ద బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించిన ఎస్పీ**





**నారాయణపేట నియోజకవర్గం ప్రతినిధి మార్చ్ 20 (ప్రజా జ్యోతి)** రంజాన్ పండుగ సందర్భంగా నారాయణపేట జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ జిల్లాలోని ముస్లిం సోదర సోదరీమణులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలోని బువ్వమ్మ గుట్ట ఈద్గా వద్ద పోలీసు బందోబస్తు ఏర్పాట్లను ప్రత్యక్షంగా పరిశీలించారు.

ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... రంజాన్ పండుగను పురస్కరించుకుని జిల్లా పరిధిలోని అన్ని ఈద్గాలు, మసీదుల వద్ద పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టినట్లు తెలిపారు. ప్రజలకు ఎలాంటి ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా ముందస్తుగా ట్రాఫిక్ డైవర్షన్‌లు అమలు చేస్తున్నామని, ప్రధాన రహదారులు మరియు చౌరస్తాల్లో ప్రత్యేక పోలీసు పికెట్స్ ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.అలాగే, పండుగ రోజుల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా నిరంతర పోలీసు పెట్రోలింగ్ నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రజలందరూ సోదరభావంతో, పరస్పర గౌరవంతో తమ పండుగలను కుటుంబ సభ్యులతో కలిసి శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని కోరారు.సామాజిక మాధ్యమాలైన ఫేస్‌బుక్, వాట్సాప్, ట్విట్టర్, ఇన్‌స్టాగ్రామ్ వంటి వేదికలలో ఇతరుల మనోభావాలను దెబ్బతీయగల, కించపరిచే పోస్టులు చేయకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఎస్పీ సూచించారు. సోషల్ మీడియాపై పోలీసు శాఖ నిరంతరం నిఘా ఉంచుతుందని, ఎవరైనా అనుచిత పోస్టులు పెడితే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.సమాజంలో శాంతి భద్రతలను కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని, పోలీస్ శాఖకు ప్రజలు పూర్తి సహకారం అందించాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు. ఎస్పీ తో పాటు డీఎస్పీ నల్లపు లింగయ్య, *** వెంకటేశ్వర్లు, మున్సిపల్ కమిషనర్, అధికారులు, ఎంఐఎం కౌన్సిలర్లు, ముస్లిం మత పెద్దలు తది తరులు పాల్గొన్నారు.

# రోగులకు మెరుగైన వైద్య సేవలు అందాలి

**- పి.హెచ్‌సి తనిఖీలో కలెక్టర్ ఆదేశాలులి**

**- దేవరకద్రలో ఆసుపత్రి, తహశీల్దార్ కార్యాలయంపై ఆకస్మిక తనిఖీ**



**మహబూబ్‌నగర్, మార్చి 20 ( ప్రజా జ్యోతి బ్యూరో )** ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు వచ్చే రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా సూచించారు.

శుక్రవారం దేవరకద్ర మండల కేంద్రంలోని పి.హెచ్‌సి మరియు తహశీల్దార్ కార్యాలయాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా పి.హెచ్‌సిని సందర్శించిన కలెక్టర్, ఆసుపత్రిలో రోగులకు అందుతున్న సేవలపై వైద్య సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. రోజువారీ అవుట్‌పేషెంట్లు, ఇన్‌పేషెంట్ల సంఖ్య, ఔషధాల లభ్యత, ప్రసూతి సేవల నిర్వహణపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.

వైద్యాధికారుల సమాచారం ప్రకారం, రోజుకు సగటున 150 నుంచి 200 మంది అవుట్‌పేషెంట్లు నమోదు అవుతుండగా, 5 నుంచి 6 మందికి ఇన్‌పేషెంట్ సేవలు అందుతున్నాయి. ప్రతి నెల సుమారు 25 నుంచి 30 ప్రసవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గర్భిణీ స్త్రీలకు అవసరమైన పరీక్షలు సమయానికి నిర్వహిస్తూ సురక్షిత ప్రసవాలకు చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. హై రిస్క్ కేసులు గుర్తించిన వెంటనే 108 అంబులెన్స్ ద్వారా మహబూబ్‌నగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తున్నట్లు తెలిపారు.

టీకాల కార్యక్రమంపై సమీక్షించిన కలెక్టర్, ఆసుపత్రిలో అవసరమైన టీకాలు, మందులు అందుబాటులో ఉన్నాయని సిబ్బంది తెలిపారు. ఆశా కార్యకర్తల ద్వారా ప్రతి బుధవారం, శనివారం మండలంలోని ఆరు కేంద్రాల్లో టీకాలు అందిస్తున్నట్లు వివరించారు.ఈ సందర్భంగా జ్వరంతో చికిత్స పొందుతున్న ఇద్దరు చిన్నారులను కలెక్టర్ పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. ఆసుపత్రిలో పరిశుభ్రతపై సంతృప్తి వ్యక్తం చేసిన కలెక్టర్, ఇదే విధంగా కొనసాగించాలని సూచించారు.

**తహశీల్దార్ కార్యాలయంపై సమీక్ష**

అనంతరం తహశీల్దార్ కార్యాలయాన్ని సందర్శించిన కలెక్టర్, భూభారతి దరఖాస్తులు, భూముల సర్వే తదితర అంశాలపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. 60 రోజులకు మించి పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులు లేవని తహశీల్దార్ తెలిపారు. కుల, ఆదాయ ధృవపత్రాల జారీ విషయంలో ఎలాంటి పెండింగులు లేకుండా తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ దీపిక, వైద్య అధికారి డా. శరత్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల సంక్షేమానికి దిశానిర్దేశం చేసే బడ్జెట్ : యెన్నం శ్రీనివాస్ రెడ్డి

- ఆరు గ్యారంటీల అమలు -- పేదలు, యువతకు ప్రత్యేక ప్రాధాన్యం



మహబూబ్‌నగర్, మార్చి 20 ( ప్రజా జ్యోతి బ్యూరో ) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన తాజా బడ్జెట్ అన్ని వర్గాల ప్రజలకు ఉపయోగపడేలా రూపొందించబడిందని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ యెన్నం శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. ప్రజా ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం ఆరు గ్యారంటీలను అమలు చేస్తుందని ఆయన తెలిపారు. ఈ బడ్జెట్‌లో సామాన్య ప్రజల సంక్షేమం, యువత అభివృద్ధి, పేదల జీవన ప్రమాణాల పెంపు వంటి అంశాలకు ప్రత్యేక ప్రాధాన్యం ఇవ్వడం శుభపరిణామమని అభిప్రాయపడ్డారు. తెల్ల రేషన్ కార్డుదారులకు ఇందిరమ్మ కుటుంబ బీమా పథకం ప్రవేశపెట్టడం ద్వారా ఆర్థిక భద్రత కల్పించబడుతుందని, ఇది పేద కుటుంబాలకు పెద్ద ఊరటనిస్తుందని చెప్పారు. అదేవిధంగా ఇందిరమ్మ ఇళ్ల పథకానికి భారీగా నిధులు కేటాయించడం ద్వారా పేదల సొంత ఇంటి కల నెరవేరే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోందన్నారు.యువత అభివృద్ధికి కీలకమైన రాజీవ్ యువ వికాసం పథకానికి నిధులు కేటాయించడం ద్వారా ఉపాధి అవకాశాలు, స్వయం ఉపాధి ప్రోత్సాహం లభిస్తాయని తెలిపారు. ఈ చర్యలు రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడంలో కూడా కీలక పాత్ర పోషిస్తాయని వివరించారు.మొత్తంగా ఈ బడ్జెట్ సంక్షేమం, అభివృద్ధి రెండింటినీ సమతుల్యం చేస్తూ రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్లే దిశగా ఉందని

## ఎం.టి పూల్‌లో హైడ్రాలిక్ లిఫ్ట్ షెడ్‌కు భూమిపూజ

- వాహనాల నిర్వహణకు ఆధునిక సదుపాయాలు -- ఎస్పీ జానకి



**మహబూబ్‌నగర్, మార్చి 20 ( ప్రజా జ్యోతి బ్యూరో )** మహబూబ్‌నగర్ జిల్లా మోటార్ ట్రాన్స్‌పోర్ట్ (ఎంటీ) పూల్‌లో హైడ్రాలిక్ లిఫ్ట్ షెడ్ నిర్మాణానికి జిల్లా ఎస్పీ జానకి భూమిపూజ నిర్వహించారు.

శుక్రవారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఎస్పీ మాట్లాడుతూ, పోలీస్ శాఖలో వాహనాల నిర్వహణ అత్యంత కీలకమని తెలిపారు. హైడ్రాలిక్ లిఫ్ట్ ఏర్పాటు ద్వారా వాహనాలకు ఆయిల్ మార్పిడి, వాషింగ్, మరమ్మత్తులు సులభంగా, వేగంగా నిర్వహించుకోవచ్చని చెప్పారు. దీంతో వాహనాల నిర్వహణ ఖర్చులు తగ్గడంతో పాటు, ఫీల్డ్ డ్యూటీలకు వాహనాలు ఎప్పటికప్పుడు సిద్ధంగా ఉండేలా చేయవచ్చని వివరించారు.అలాగే శాఖలో అందుబాటులో ఉన్న వనరులను సమర్థవంతంగా వినియోగించుకోవడం ద్వారా సేవలను మరింత మెరుగుపరచవచ్చని తెలిపారు. సిబ్బంది తమ బాధ్యతలను నిబద్ధతతో నిర్వర్తించి శాఖ ప్రతిష్టను పెంచాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ రత్నం, ఏఆర్ అదనపు ఎస్పీ సురేష్ కుమార్, డీఎస్పీ రమణా రెడ్డి, డీఎస్పీ బాలాజీ, ఎంఎటీవో నగేష్, ఆర్ఐలు కృష్ణయ్య, అశోక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రంజాన్ బందోబస్తుపై కట్టుదిట్టమైన ఏర్పాట్లు

ఇద్గా వద్ద అదనపు ఎస్పీ పరిశీలన -- ట్రాఫిక్, భద్రతపై ప్రత్యేక దృష్టి



మహబూబ్‌నగర్, మార్చి 20 ( ప్రజా జ్యోతి బ్యూరో ) రంజాన్ పర్వదినం (ఈద్ ఉల్ ఫితర్) సందర్భంగా మహబూబ్‌నగర్ పట్టణంలో చేపట్టిన బందోబస్తు ఏర్పాట్లను అదనపు ఎస్పీ ఎన్.బి. రత్నం సమగ్రంగా పరిశీలించారు. జిల్లా ఎస్పీ దరావత్ జానకి ఆదేశాల మేరకు శుక్రవారం ఇద్గా వక్ఫ్-ఎ-రహ్మానియా వద్ద నిర్వహించిన ఈ పరిశీలనలో, శనివారం ఉదయం 9:30 గంటలకు జరిగే ఈద్ ఉల్ ఫితర్ నమాజ్‌కు భారీ సంఖ్యలో ముస్లిం సోదరులు హాజరుకానున్న నేపథ్యంలో భద్రతా, ట్రాఫిక్ ఏర్పాట్లపై సమీక్ష చేపట్టారు.ఈ సందర్భంగా టూ టౌన్ ఇన్స్పెక్టర్ ఇజాజుద్దీన్, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రాజేందర్ రెడ్డి, సబ్ ఇన్స్పెక్టర్ భాస్కర్ రెడ్డి తదితర సిబ్బందికి అవసరమైన సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. ఇద్గా పరిసర ప్రాంతాల్లో కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడంతో పాటు ట్రాఫిక్ నియంత్రణ, వాహనాల పార్కింగ్ సదుపాయాలు సమర్థవంతంగా నిర్వహించాలని ఆదేశించారు.

పండుగ సందర్భంగా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని, శాంతియుత వాతావరణంలో వేడుకలు జరగేందుకు పోలీసు శాఖకు సహకరించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన జిల్లా ఎస్పీ జానకి



మహబూబ్‌నగర్, మార్చి 20 ( ప్రజా జ్యోతి బ్యూరో ) రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని జిల్లా ఎస్పీ జానకి ముస్లిం సమాజానికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, రంజాన్ పర్వదినం ముస్లింలకు అత్యంత పవిత్రమైనదని పేర్కొన్నారు. ఉపవాస దీక్షల ద్వారా సాధించే ఆత్మశుద్ధి, సహనం, సేవాభావం సమాజానికి మార్గదర్శకంగా నిలుస్తాయని అన్నారు. ఈ పర్వదినం ప్రతి ఇంటిలో ఆనందం, శాంతి నెలకొనాలని ఆకాంక్షించారు.

పరస్పర గౌరవం, ఐక్యతతో పండుగను జరుపుకోవాలని పిలుపునిచ్చారు. ఈద్ ఉల్ ఫితర్ నమాజ్ సందర్భంగా భారీగా భక్తులు హాజరుకానున్న నేపథ్యంలో భద్రత, ట్రాఫిక్ నియంత్రణ కోసం పోలీసు శాఖ విస్తృత ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ప్రజలు పోలీసు శాఖకు సహకరించి, నియమ నిబంధనలు పాటిస్తూ పండుగను సురక్షితంగా, ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

30